# మత్స్య సంపదకు చిరునామాగా తీర్చిదిద్దుతాం



మంథని : మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీచేస్తున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

- మత్స్యకారుల అభ్యున్నతికి సర్కారు కృషి
- జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 6: మత్స్య సంపదలో పశ్చిమ గోదావరి తరహాలో మంథనిని తీర్చిదిద్దుతామని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ప్రభుత్వ సరఫరా చేసిన చేప పిల్లలను మత్స్యకారులకు స్థానిక ఏఎంసీ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుట్ట మధూకర్ మాట్లాడారు. ముదిరాజ్, బెస్త, బోయ సామాజిక వర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఏడు సంవత్సరాలుగా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ చేస్తున్నదన్నారు. ఈ ఏడాది సైతం 14 గ్రామాల్లోని మత్స్యకారులకు 9.69 లక్షల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి అనేక విధాలుగా సహకారం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వమే చెరువుల్లో, ప్రాజెక్టుల్లో చేప పిల్లలను పెంచి మత్స్యకారులకు చేతినిండా పని కల్పిస్తున్నదన్నారు. చేపలు పట్టడం, పెంచడం లాంటి ఆధునిక పద్ధతులపై శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. మంథని మార్కెట్‌లోని చేపల విక్రయ భవనం పై అంతస్తు నిర్మాణానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ ఎక్కటి ఆనంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, కౌన్సిలర్లు నక్క నాగేంద్ర శంకర్, కుర్ర లింగయ్య, మత్స్య సంఘం నాయకులతో పాటు తదితరులున్నారు.

**ప్రతీ కుటుంబానికి అండగా ప్రభుత్వం**

సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కారు ప్రతికుటుంబానికి అండగా నిలుస్తున్నదని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన నాగుల సంతోష్ అనే యువకుడు గత ఏడాది విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. విద్యుత్ శాఖ నుంచి మంజూరైన రూ.5 లక్షల చెక్కును మృతుడి తల్లి నాగుల లక్ష్మికి మంథనిలో రాజగృహంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలకు దీటుగా బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ పాలన అందిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు జరిగి అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కార్యక్రమంలో మంథని, ముత్తారం మండలాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులున్నారు.

**జడ్పీ చైర్మన్‌ను కలిసిన ఉద్యోగుల సంఘం నాయకులు**

తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టర్ ఉద్యోగుల సంఘం నాయకులు పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. మంథనిలోని ఆయన రాజగృహంలో మర్యాద పూర్వకంగా కలవడంతో పాటు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి రంగు రవి, నాయకులు ఉపేందర్, ఆంజయ్య, పూర్ణ చందర్, మనోహర్‌రెడ్డి, పాషాలతో పాటు తదితరులున్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

కమాన్‌పూర్, అక్టోబర్ 6: జూలపల్లికి మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో ప్రజాఆశీర్వాద యాత్రలో గురువారం ఆ గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బొల్లపల్లి పూర్ణచందర్, బర్ల నర్సయ్య, పిడుగు రాజు, గాజుల సమ్మయ్య, పడాల అఖిల్, అరవింద్, రాంచందర్, రాయమల్లు, బర్ల శంకర్, సాయి కుమార్, పిడుగు శ్రీను, ఇరుగురాల కార్తీక్, పృథ్వీ, సంపత్ కుమార్, వంశీ, చంటి, ప్రవీణ్, రవివర్మ, శ్యాంసుందర్‌తోపాటు పలువురు ఉన్నారు.

# పరిపాలనా సౌలభ్యం కోసం జీపీ భవనాలు

మంథని రూరల్, అక్టోబర్ 6: ప్రజలకు మెరుగైన పరిపాలన అందించేందుకే గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలు నిర్మిస్తున్నట్లు ఎంపీపీ కొండ శంకర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ధర్మారంలో రూ. 20లక్షలతో నిర్మించనున్న పంచాయతీ భవన నిర్మాణానికి పనులను జడ్పీటీసీ తగరం సుమలత, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామంలోని ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం గ్రామ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బుద్దార్థి రవి, ఎంపీటీసీ తోంబూరపు సుజాత తిరుపతి,వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్, రాగినేని కుమార్, అంబీరు బాపు, సతీష్‌లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకోవడం అభినందనీయం

కమాన్‌పూర్, అక్టోబర్ 6: యువత ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అభినందనీయమని ఎస్సై బేతి రాములు అన్నారు. మండలంలోని గుండారం గ్రామానికి చెందిన రాచకొండ ప్రేమ్ బ్రెయిన్ క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ప్రేమ్ వైద్యం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ సేవ్ ప్రేమ్ అంటూ కొంత కొంత మొత్తం జమ చేసిన క్రమంలో దురదృష్టవశాత్తు అతను చనిపోయాడు. ఏ అండాలేని ఆ కుటుంబానికి అండగా నిలబడుతూ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు జమ చేసిన మొత్తం రూ.1,13,700 లు ఎస్సై రాములు చేతుల మీదుగా అందజేశారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షుడు నారగోని సతీశ్ మాట్లాడుతూ ప్రేమ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జబ్బర్‌ఖాన్, మేడగోని విజయ్, చైతన్య, గడ్డం ప్రకాశ్, మల్యాల రమేశ్, కొత్తపల్లి సతీశ్, బుర్ర శ్రీనివాస్, వడ్లకొండ తిరుపతి, జంగిలి పోచాలు, కనకయ్య పాల్గొన్నారు.

**ఆర్థిక సాయం అందజేత**

రాజాపూర్‌లోని నిరుపేద కుటుంబానికి చెందిన కుంభం కనకయ్యకు కుడి కాలు తీసేయడం వల్ల హాస్పిటల్‌లో ఖర్చులు లేక ఇబ్బంది పడుతున్నాడు. కుటుంబ సభ్యులు కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాన రామకృష్ణారెడ్డిని సంప్రదించగా వారు స్పందించి రూ.10వేలు సాయం అందించారు. క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సభ్యులు బండ సాయి శంకర్, జబ్బర్ ఖాన్ ఉన్నారు.

## అనుక్షణం భద్రతతో పని చేయాలి

రామగిరి, అక్టోబర్ 6: గనిలో విధులు నిర్వహిస్తున్నప్పుడు అనుక్షణం భద్రతతో పని చేయాలని రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం ఎస్.సాంబయ్య అన్నారు. శుక్రవారం ఆయన ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లుతో కలిసి ఏఎల్‌పీ గనిని సందర్శించారు. పని స్థలాల వద్ద ఉద్యోగులతో మాట్లాడి రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతతో కూడిన విధులు నిర్వహించాలని ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. పీఓ నాగేశ్వర్‌రావు, సూరింటెండెంట్ కే జనార్దన్, ఇంజినీర్ వెంకటేశ్ ఉన్నారు.



బీమా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

## బీమా చెక్కు అందజేత

జ్యోతినగర్, అక్టోబర్ 6: ఎన్టీపీసీ పీకే రామయ్యకాలనీకి చెందిన అరుణ్‌కుమార్ గత మార్చిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రూ. 2లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మృతుని తల్లిదండ్రులు రాజు, పద్మలకు ఎమ్మెల్యే చెక్కును అందజేశారు. ఇక్కడ నగరపాలక డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి నారదాసు మారుతి, కార్పొరేషన్ ఎస్టీ సెల్ అధికార ప్రతినిధి వీరాలాల్ చౌహాన్, దేవావత్ రమేశ్ నాయక్ ఉన్నారు.

**మున్నూరుకాపు భవన నిర్మాణానికి భూమిపూజ**

ఎన్టీపీసీ పట్టణ పరిధి ఐదో డివిజనలో డీఎంఎఫ్‌టీ నిధులు రూ. 20లక్షల వ్యయంతో చేపట్టనున్న మున్నూరు కాపు భవన నిర్మాణంకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భూమి పూజ చేశారు. ఇక్కడ రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్ క్రిష్ణవేణి, బీఆర్ఎస్ నాయకులు కౌశికహరి, ఈదునూరి శ్రీకాంత్, మున్నూరు కాపు సంఘం డివిజన్ అధ్యక్షుడు పెంట కుమార్, తదితరులు ఉన్నారు.

## గంజాయి సేవిస్తున్న ఐదుగురిపై కేసు

రామగిరి, అక్టోబర్ 6 : పన్నూరుకు చెందిన ఐదుగురు బైండ్ గంజాయి సేవిస్తూ పట్టుబడగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కటికె రవిప్రసాద్ తెలిపారు. గడ్డం సాయికుమార్, జక్కుల రాజేందర్, కంది రఘుపతి, మానుపాటి రాజేశ్, ఉండింటి రాజ్‌కుమార్ గంజాయి సేవిస్తుండగా పట్టుకున్నామని , వారి నుంచి వంద గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయి కలిగి ఉంటే చర్యలు తప్పవన్నారు.

## కుటుంబ కలహాలతో ఆత్మహత్య

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 6: మార్కండేయ కాలనీకి చెందిన గూడ మహేందర్(35) కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్నాడు. వన్‌టౌన్ ఎస్ఐ బీ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మహేందర్ తల్లిదండ్రులు 15 ఏళ్ల క్రితమే చనిపోయారు. 8 ఏళ్ల క్రితం హరికను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్ని రోజులుగా కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. దీంతో జీవితంపై విరక్తిచెంది ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు బెడ్‌షీట్‌తో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# ఆడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్



మంథని : చీరలు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ వీకే రవి



ముత్తారం: చీరెలు పంపిణీ చేస్తున్న సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి

ముత్తారం, అక్టోబర్ 6: ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉన్నారని ముత్తారం సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని మైదంబండలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్ కుమార్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ ఎర్ర శారద సదానందం, ఎంపీటీసీలు బియ్యని శ్యామల సదానందం, పోచమ్మ మధుకర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బియ్యని రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ శంకర్, కార్యదర్శి రాంచందర్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్, అక్టోబర్ 6: జూలపల్లి, గుండారం, సిద్దిపల్లెలో బతుకమ్మ చీరలను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ రాచకొండ లక్ష్మీ, సర్పంచ్‌లు తాటికొండ శంకర్, బొల్లపల్లి శంకర్ గౌడ్, ఆకుల ఓదెలు, ఎంపీటీసీ-2 బోనాల వెంకటస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, నాయకులు ఉప్పరి లక్ష్మీమల్లు, జాబు సతీశ్, రాచకొండ రవి, లక్ష్మయ్య గౌడ్, బండ రాజలింగు పాల్గొన్నారు.

**మంథనిలో..**

మంథని, అక్టోబర్ 6:11వ వార్డులో కౌన్సిలర్ వీకే. రవి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.

మంథని రూరల్/మంథని రూరల్ (ముత్తారం), అక్టోబర్ 6: మండలంలోని లక్కేపూర్, రచ్చపల్లిలో బతుకమ్మ చీరలను సర్పంచ్ మిట్ట సత్యనారాయణ, కనవేన శ్రీనివాస్ యాదవ్ పంపిణీ చేశారు. ముత్తారం మండలం లక్కారంలో సర్పంచ్ అత్తె లలిత-చంద్రమౌళి ఆధ్వర్యంలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మిరియాల ప్రసాద్ రావు, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ మంథని మండల అధ్యక్షుడు అంగూర్, ఆర్‌బీఎస్ మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి,ఉప సర్పంచ్ తిరుపతి, గుర్రం సదానందం, గ్రామశాఖ అధ్యక్షుడు మాదాసి రమేష్, మధునయ్య,బర్ల కొమురయ్య, రేషన్ డీలర్ శ్రీనివాస్, సదానందం, పాల్గొన్నారు.

జ్యోతినగర్, అక్టోబర్ 6: ఎన్టీపీసీ కృష్ణనగర్‌లో డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు పంపిణీ చేయగా, మేడిపల్లిలో కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. రేషన్ డీలర్లు రాధికంటి ఈశ్వర్, సంతోశ్, శ్రీనివాస్, వసంత, ఆర్పీలు అంబిక, పద్మ, సిబ్బంది వసంతరావు, కుమ్మరి శారద, శంకర్‌గౌడ్ ఉన్నారు.

# పెద్దపల్లి ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, అక్టోబర్6: పెద్దపల్లి ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ సురేశ్ బాబు పై చర్యలు తీసుకోవాలని సుల్తానాబాద్ మండలం తొగర్రాయికి చెందిన సుద్దాల సతీశ్, ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన మడుపు మానస దంపతులు జిల్లా రిజిస్ట్రార్‌ను కోరారు. ఈమేరకు కరీంనగర్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం పెద్దపల్లిలో వారు మీడియాతో మాట్లాడారు. గత నెల 29న మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్నామని, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అన్ని రికార్డులు నమోదు పూర్తి చేసి మరుసటి రోజు సర్టిఫికెట్ ఇస్తామని చెప్పిన సబ్ రిజిస్ట్రార్ నేటికి ఇవ్వకుండా ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్న సబ్ రిజిస్ట్రార్ పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని, వెంటనే మ్యారేజ్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరారు.